
epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 03 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం, 29 నవంబర్ 2025 | పేజీలు : 04



## కొమురవెల్లి ఈవో ఆఫీస్ ముట్టడికి పిలుపు

4 లో

## ఎన్నికల కోడ్‌ను పక్కాగా అమలు

- జిల్లా ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్



2 లో



## విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలి

- పుస్తకాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని అవసరం
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

2



## మల్లన్న గుడిలో కుల రాజకీయాలొద్దు

- కొమురవెల్లి దేవస్థానం ఉత్సవ కమిటీలో అన్ని వర్గాలకు సముచిత స్థానం
- గొల్ల, కురుమలకే అత్యధిక ప్రాతినిధ్యం
- జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్

3

wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింద నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 | 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way




# విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలి

- పుస్తకాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని అవసరం
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




జనగామ, మన చౌరాస్తా : విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్టు జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా తెలిపారు. జిల్లా స్థాయి ఇన్స్పైర్ సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని జిల్లా విద్యా శాఖ అధికారులు శుక్రవారం స్థానిక సాన్ మారియా ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సైన్స్ ఫెయిర్ కన్వీనర్,అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు, జిల్లా విద్యాధికారి పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా జ్యోతి ప్రజ్వలన గావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎంచుకున్నటువంటి థీమ్, సబ్ థీమ్లు అభిరుచులకు తగ్గట్టుగా ఈ కాలానికి, మన దేశానికి అవసరమైనటువంటివిగా ఉన్నాయన్నారు. విద్యార్థులు కేవలం సైన్స్ చదవడం కాకుండా ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని తమ జ్ఞానాన్ని ఇంకా పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. స్మార్ట్ ఫోన్ ద్వారా అందుబాటులో ఉన్నటువంటి ఏఐ ఆప్స్( Chat GPT, Gemini etc ) ద్వారా ఎటువంటి సమాచారాన్ని అయినా సరైన సూచనలు ఇచ్చి మనం పొందగలిగే అవకాశం ఉన్నందున విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని మంచికి ఉపయోగించి తమ జ్ఞానాన్ని పెంపొందించుకొని మంచి భవిష్యత్తు పొందాలని ఆయన సూచించారు. పలు పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చే ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా లాంటి సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొని మన పాఠశాల విద్యార్థులందరికీ కోర్స్ మెటీరియల్ పొందే అవకాశం కల్పించిందని తమ వద్ద ఉన్నటువంటి స్మార్ట్ ఫోన్ల ద్వారా ఉపాధ్యాయుల సహకారంతో ఖాన్ అకాడమీ ఫిజిక్స్ వాలా కి సంబంధించిన బోధన వీడియోలు వీక్షించాలని, కాలాన్ని వృథా చేయరాదని, స్మార్ట్ ఫోన్ ను మంచి పనులకు ఉపయోగించాలని సూచించారు. సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ అధికారులని కలెక్టర్ ప్రశంసించారు. అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, తమ తమ అభిరుచి, ఆసక్తి అనుగుణంగా తమ కోర్సుల్ని ఎంచుకొని జీవితంలో రాణించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమం లో సైన్స్ ఫెయిర్ 333, ఇన్ స్పైర్ 77 ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు . కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సత్యనారాయణ మూర్తి, సైన్స్ అధికారి ఉపేందర్, సైన్స్ ఫెయిర్ కో కన్వీనర్ ఏఎంవో శ్రీనివాస్, సైన్స్ ఫెయిర్ జాయింట్ కన్వీనర్ ఎంఈఓ శంకర్ రెడ్డి, ఏసీజీ రవి కుమార్, సీఎంఓ నాగరాజు, ASC శ్రీకాంత్ రెడ్డి, డీసీపీ సెక్రటరీ చంద్రబాన్, పాఠశాల కరస్పాండెంట్ జగన్ మోహన్ రెడ్డి, మండలాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రధాన బాధ్యులు పాల్గొన్నారు.







# ఎన్నికల కోడ్ను పక్కాగా అమలు

## జిల్లా ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్

**జనగామ, మన చౌరాస్తా :** గ్రామపంచాయతీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి జిల్లా ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్ నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను సాఫీగా నిర్వహించేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు ఉండాలని గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు రవి కిరణ్ సూచించారు. జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.. మూడు దశల్లో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, శిక్షణ కార్యక్రమాలు,బ్యాలట్ బాక్సుల్, రవాణా, జోన్లు, రూట్, అన్ని అంశాల్లో పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. అబ్జర్వర్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కాగా పాటించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ లో ఎలాంటి సందేహాలు ఉన్న వెంటనే నివృత్తి చేసుకువాలని సూచించారు. రఘునాథ్ పల్లి, నీడిగొండ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని కలెక్టర్ తో కలిసి అబ్జార్వర్ సందర్శించి నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు.




# ‘నారాయణ’లో ఎన్‌పీఎల్ స్పోర్ట్స్ మీట్

**జనగామ, మన చౌరాస్తా:** జిల్లా కేంద్రంలోని నారాయణ స్కూల్ లో ఇ-క్యాంపస్ విద్యార్థులకు ఎన్పీఎల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగాల్ జోన్ డీజీమ్ రిజ్వానా ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా చాలా ముఖ్యం.. అందులో భాగంగానే NPL (నారాయణ ప్రీమియర్ లీగ్) పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఫర్హానా, జెడ్సీవోలు శ్యామల, శిరీష, ఏవో ఎండీ అన్వర్, డీన్ విక్రమ్, ఇ-క్యాంపస్ వీపీ రేణుక, పీఈటీ మహేష్, ఈ కిడ్స్ వీపీ శ్రీలేఖ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గుడిలో కుల రాజకీయాలొద్దు

- కొమురవెల్లి ఉత్సవ కమిటీలో అన్ని వర్గాలకు సముచిత స్థానం
- గొల్ల, కురుమలకే అత్యధిక ప్రాతినిధ్యం
- జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్
- కమిటీ ఏర్పాటుపై కాంగ్రెస్ శ్రేణుల హర్షం




**జనగామ/చేర్యాల, మన చౌరాస్తా :**

కొమురవెల్లి దేవస్థానంలో కొందరు కుల రాజకీయాలకు తెరలేపుతున్నారని, ఇది ఆలయ అభివృద్ధి, భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే అని జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. స్వార్థం కోసం కుల రాజకీయాలతో గుడి ప్రతిష్టను దెబ్బతీసే నీచమైన ఆలోచనలు వారు మానుకోవాలని ఆయన హితవు పలికారు. కొమురవెల్లి దేవాలయం వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన సమావేశంలో పలువురు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 14 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటుకు నియోజకవర్గం ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రతిపాదించగా ఉత్సవ కమిటీని తక్షణం ఒకే చేసిన సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి కొండా సురేఖ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, సిద్దిపేట డీసీసీ అధ్యక్షుడు ఆంక్ష రెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ కొమురవెల్లి దేవాలయానికి 14 మంది సభ్యులతో కమిటీని ప్రతిపాదించగా టెక్నికల్ ప్రాబ్లం వల్ల ఇద్దరు సభ్యుల పేర్లు ఆమోదించడం జరగలేదన్నారు. 12 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇందులో రెండు ఓసి లకు, రెండు ఎస్సీ వర్గాలకు మిగతా ఎనిమిది మంది బీసీ వర్గానికి చెందిన వారికి కేటాయించడం జరిగిందన్నారు. చరిత్రలో ఎన్నడు లేని విధంగా గొల్ల కురుమలకు ఐదుగురికి అవకాశం కల్పించినట్టు వివరించారు. ఉత్సవ కమిటీ ఏర్పాటుపై సర్వత్రా హర్షం వ్యక్తం కాగా.. కొందరు స్వార్థంతో పసలేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీకి వెన్నుపోటు పొడిచిన వాళ్లు వాళ్లకు పదవులు వస్తేనే బీసీలకు పదవులు వచ్చినట్టుగా చిల్లర మాటలు మాట్లాడుతూ కుల రాజకీయాలు చేసి దేవస్థానాన్ని అగౌరపరిచే వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కొమ్మూరి ప్రతాప్ రెడ్డిపై చిల్లర భాష, అసభ్య పదజాలంతో దూషించడాన్ని మానుకోవాలని సూచించారు. ఈ విషయంపై అధిష్టానానికి ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత, చేర్యాల బ్లాక్ అధ్యక్షుడు మంజ మల్లేశం, మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ము రవి, జనగామ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, జనగామ మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, నర్మెట్ట అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బచ్చన్నపేట ఇంచార్జ్ హరిబాబు, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేడ శ్రీనివాస్, జనగామ ప్యాక్స్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు ముత్యాల యాదగిరి, చెవిటి లింగం, వంగాల కళ్యాణి, నర్మేట మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, చేర్యాల ఏఎంసీ డైరెక్టర్ బైతి శ్రీనివాస్ ప్రస్తుతం దేవాలయంలో ఉన్న ధర్మకర్తలు, కొత్తగా నియమితమైన ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# తపస్ నల్లగొండ మండల రూరల్ కమిటీ ఎన్నిక





**నల్లగొండ, మన చౌరాస్తా:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నల్లగొండ మండల రూరల్ శాఖ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అన్నెబోయిన శ్రీనివాస్, (దోమలపల్లి ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్), ప్రధాన కార్యదర్శిగా నిమ్మనగోటి రామకృష్ణ (నర్సింగ్ భట్ల ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్) ని ఎన్నుకున్నట్లు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుగు శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్ తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన వారికి మండల శాఖ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.



## పంతులుపల్లి పాఠశాలను

# తనిఖీ చేసిన జిల్లా టీం

**నల్లబెల్లి, మన చౌరాస్తా :** నల్లబెల్లి మండలంలోని నాగరాజుపల్లి గ్రామపరిధిలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా స్థాయి ప్రత్యేక బృందం తనిఖీ నిర్వహించింది. ఈ సందర్భంగా నోడల్ అధికారి వోదెల పార్థసారథి, టీం సభ్యులు తాటిపెల్లి చైతన్య, పాఠశాల హెడ్మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి సమక్షంలో పాఠశాల పనితీరుపై ప్యానల్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఉదయం ప్రార్థనా సమయం నుంచి, సాయంత్రం పాఠశాల ముగింపు సమయం వరకు పాఠశాల పనితీరు, ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను, విద్యార్థుల ప్రగతిని, పాఠశాలలోని మౌళిక సదుపాయాలు, పాఠశాల పరిశుభ్రత, విద్యార్థుల మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్స్, పీరియడ్ ప్లాన్స్, బోధనాభ్యసన సామాగ్రి, వివిధ రకాల రిపోర్ట్లు, ఫార్మాటివ్, సమ్మేటివ్ పరీక్షల జవాబు పత్రాలను, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్స్, సంబంధించిన అలైన్మెంట్ రికార్డు, విద్యార్థులు చదువుతోపాటు ఆటలు,పాటలు, స్కిట్స్ ,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల పనితీరులో ముమ్ముందు మరింత పనితీరు చూపే అంశాలను గురించి కొన్ని సూచనలు సలహాలు కూడా అందజేశారు.

# సూర్యాపేట సభకు తరలిన గీత కార్మికులు



**దేవరుప్పుల, మన చౌరాస్తా :** సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహా సభలను విజయవంతం చేయాలని ఉద్దేశంతో దేవరుప్పుల మండలం పెద్దమడుర్ గ్రామం నుంచి కేజీకేఎస్, గౌడ సంఘ నాయకులు భారీగా తరలి వెళ్లారు. దేవరుప్పుల మండలం కేంద్రంలో సంఘం రాష్ట్ర నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. మద్యం షాపులలో రిజర్వేషన్ పెంచితే ప్రభుత్వానికి లాభం తప్ప నష్టం ఉండదని చెప్పారు. కల్లుగీత సొసైటీలకు ఇచ్చినట్లయితే ఆర్థికంగా గీత కార్మికులకు ఉపయోగం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పునరాలోచించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ప్రమాదానికి గురైన గీతా కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్గ్రేషియా నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని, రక్షణ కవచాలను తక్షణమే అందించాలని, 50 ఏండ్లు నిండిన వృత్తిదారుల అందరికీ పెన్షన్, కార్మికులకు ద్విచక్ర వాహనాలను ప్రభుత్వం ఉచితంగా అందించాలని కోరారు. జీవో 560 ప్రకారం ప్రతి గ్రామంలో తాటి, ఈత చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు.జిల్లా కేంద్రంలో తాటి, ఈత ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రూ.4 వేల పింఛన్ తో పాటు ఎక్స్గ్రేషియాను రూ.10 లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దమడుర్ గ్రామ గౌడస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల ప్రకటన

**బచ్చనపేట, మన చౌరాస్తా :** ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గోపాల్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఈ రోజు మాజీ సర్పంచ్ మధు ప్రసాద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎంపిక సమావేశం జరిగింది. గ్రామ బీఆర్ఎస్ సభ్యులంతా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో గోపాల్ నగర్ సర్పంచ్ అభ్యర్థిగా పెరబోయిన పరశురాములును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అదే విధంగా పోతుల వెంకట్ (నక్కవానిగూడం), కల్లూరి స్రవంతి (నారాయణపూర్), పేరబోయిన కళ్యాణి (గోపాల్నగర్), మహమ్మద్ ఆజమ్ (చిన్నరామంచర్ల)ని బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులుగా ఎంపిక చేశారు. ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, బచ్చన్నపేట మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, కనుగంటి బాలచందర్ సమక్షంలో జరిగిన సమావేశాల్లో ఆయా గ్రామాల ముఖ్య కార్యకర్తల సమ్మతితో ఈ ఎంపికలు ఏకగ్రీవంగా జరిగాయి.



# శ్రీహరీ.. నీకు రోషం.. మీసం.. ఉంటే రాజీనామా చేసి రా!

■ కడియం శ్రీహరికి రాజయ్య సవాల్




**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా** :కడియం కి నైతిక హక్కే లేదు తెలంగాణ ని ప్రపంచానికి చాటి చెప్పిన కేసీఆర్,కేటీఆర్ పై మాట్లాడటానికి ముందే అద్దంలో ముఖం చూసుకోవాలి.రోషం, మీసం ఉంటే రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రా అని మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య కడియంకు సవాలు విసిరారు. శుక్రవారం స్టేషన్ ఘనపూర్‌లో జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య కడియంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి ఇటీవల చేసిన వ్యాఖ్యలు నేపథ్యంలో రాజయ్య మాట్లాడుతూ, “కడియం కు తిన్నింటి వాసాలు లెక్కబెట్టడం అలవాటు. అది నోరా? మోరా? నీ నాలుక జాగ్రత్త... కేటిఆర్ వంటి నాయకుడి గురించి మాట్లాడే స్థాయి నీది కాదు అని ఘాటుగా మండిపడ్డారు. కేటీఆర్ యూత్ ఐకాన్, ఇంటర్నేషనల్ రికగ్నైజ్‌డ్ లీడర్. తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసిన నాయకుడు అని అన్నారు. కేసీఆర్ ఉద్యమకారుడు, సామాజిక తెలంగాణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణను సాధించాడు. అలాంటి నాయకుడి గురించి మాట్లాడే హక్కు కడియానికి లేదు అని అన్నారు.అసలు కడియం వంశం ఎక్కడ మొదలైందో చెప్పాలి ,ముందుగా నీ వంశవృక్షం ఎక్కడ మొదలైందో చెప్పు కడియం... నీ ముఖం అద్దంలో చూసుకున్నావా? ఖల్నాయక్‌గా మారి పోయావు. ఇప్పటికే కాంగ్రెస్ హామీలు ఎం నెరవేర్చలేదు,ప్రజలను మోసం చేసిన పార్టీలో ఉన్న కడియం ను ప్రశ్నించే హక్కు బీఆర్ఎస్‌కి మాత్రమే ఉందని అన్నారు. ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చావు? ఘనపూర్ ప్రజలను ఎవరు మోసం చేశారు అని మండిపడ్డారు. స్టేషన్ ఘనపూర్‌లో నాయకులను తయారు చేసిన ఘనత బీఆర్ఎస్‌దే. కానీ నువ్వు మాత్రం నీ బిడ్డను ఒకరు ఎంపీగా చేశావు, ఇంకొకరిని ఎమ్మెల్యేగా చేయడానికి ప్రయత్నిస్తున్నావు. రోషమున్న మగాడివైతే రాజీనామా చెయ్! కబడ్డీ కబడ్డీ ఆడుకుంటారా చూద్దాం... కాంగ్రెస్ కండువ కప్పుకొని రా. నీకు పూలదండలు పడతాయో తిట్లు దండలు పడతాయో ప్రజలే చెబుతారు అని అన్నారు



## టీఎస్జేయూ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై వ్యాసరచన పోటీలు

**జనగామ, మన చౌరాస్తా :** టీఎస్జేయూ (తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్) జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటి ఎయిడ్స్ డేను పురస్కరించుకొని శుక్రవారం విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. జనగామలో తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల జనగామలో నిర్వహించగా ఈ పోటీలో సుమారు 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ కె.కుమారస్వామి, స్కూల్ కోఆర్డినేటర్ వై. సంధ్యారాణి, అధ్యాపకులు పెట్లోజు సోమేశ్వరాచారి, బండవరం సందీప్ కుమార్ సమక్షంలో విద్యార్థులు పోటీల్లో వ్యాసాలను రాశారు. ఈ పోటీలలోని విజేతలకు ప్రపంచ ఎయిడ్స్ దినం డిసెంబరు 1న సోమవారం బహుమతి అందజేయనున్నట్టు టీఎస్జేయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ తెలిపారు.



## కొమురవెల్లి దేవస్థానం కార్యాలయం ముట్టడికి పిలుపు

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మల్లన్న దేవస్థానంలో బీసీ కులాలపై జరుగుతున్న అన్యాయాన్ని తప్పుపడుతూ ఈ నెల 30న దేవస్థానం ఈఓ కార్యాలయం ముట్టడి చేయనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్ కురుమ ప్రకటించారు. ఆలయ కమిటీ చైర్మన్ పదవి గొల్ల-కురుమలకు ఇవ్వాల్సిన చోట, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించడం ఎండోమెంట్స్ శాఖ అధికారుల దుర్వినియోగానికి నిదర్శనమని విమర్శించారు. ఈ నేపథ్యంలో గొల్ల, కురుమ సంఘాలు సహా బీసీ సబ్బండ ఉపకులాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన ‘కొయ్యడి’

**బచ్చన్నపేట,మన చౌరాస్తా :** ఎన్నికలు సమీపించడంతో పోచన్నపేట రిజర్వేషన్ జనరల్గా మారిన నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ “ఘర్ వాపసీ” కార్యక్రమంలో భాగంగా అనేక మంది నేతలు తిరిగి పార్టీలో చేరుతున్నారు. ఈ క్రమంలో సామాజికవేత్త, ప్రముఖ రాజకీయ నాయకుడు కొయ్యడి శ్రీనివాస్ గౌడ్, నారాయణపురం గ్రామానికి చెందిన పరిదే భీమేష్ రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. దీంతో పోచన్నపేట కాంగ్రెస్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “కాంగ్రెస్ పార్టీ అంటే కన్నతల్లిలాంటిది. పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేయడమే మా లక్ష్యం. పార్టీ గెలుపు కోసం కార్యకర్తలతో, నాయకులతో కలిసిముందుకు సాగుతాం” అని తెలిపారు. కార్యక్రమంలో మండల ఇంచార్జ్ బండకింది హరిబాబు, మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకుడు ఎండి మసూద్, నిడిగొండ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కిరెడ్డి శ్రీధర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల మహేందర్, గ్రామ ఉపాధ్యక్షుడు నర్సింగ్ ఎల్లేష్, దత్రపు లాజర్, రాముని మదన్మోహన్, డైరెక్టర్ శివరాములు, దత్రపు నరేష్ కుమార్ , పోతుల రాములు యాదవ్, మేకల ఉపేందర్ రెడ్డి, నర్మట బాలరాజు, కొక్కలకొండ బాబు, సద్ది నర్సిరెడ్డి, యూత్ అధ్యక్షుడు శ్రీపతి అనిల్, నీల పాపయ్య, సంగమల బాలస్వామి, ఆముదల అన్నపురెడ్డి, కంసాని శ్రీధర్ రెడ్డి, కొక్కలకొండ లింగం, రేణిగుంట గణేష్, జూల కృష్ణ, అవధూత ఉమేష్, తీగల చంద్రమౌళి, శ్రీపతి ప్రభాకర్, దాత్రపు దేవయ్య, కంసాని తిరుమలరెడ్డి, కాంత్రాజు బిక్షపతి, నల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ల కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కోనాయమాకుల క్లస్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేస్తున్న గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా 30వ తేదీ నుండి క్లస్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నామినేషన్ల స్వీకరణ కు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాట్ల గురించి అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాలలో నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేస్తున్న నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ వేసే అభ్యర్థుల కోసం హెల్ప్ డెస్క్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాలను రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. అనంతరం గీసుకొండ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంను పరిశీలించారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలలను కలెక్టర్ సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులకు పాఠ్యాంశాన్ని కలెక్టర్ బోధించారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పి సీఈవో రామ్ రెడ్డి, సంగెం తహసీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో రవీందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI: TGTEL/25/A4350